క్లుప్తంగా

మద్ది అంజన్న సేవలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న ఈఓ

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారిని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే రంగరాజుకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఎమ్మెల్యేకి శేష వస్త్రాన్ని కప్పి సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

నీరు నిల్వ ఉంటే ‘ఉపాధి’తో భరోసా



మొగల్తూరులో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ అనిలకుమారి

మొగల్తూరు: మిచాంగ్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు చేలల్లోను, ధాన్యపు రాశుల్లోనూ, పడుగుల్లో కానీ నీరు నిలిచి ఉంటే ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టుకోవచ్చని వ్యవసాయ శాఖ ఏడీఏ అనిలకుమారి సూచించారు. శనివారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె మొగల్తూరులో రైతులతో మాట్లాడారు. తుపాను కారణంగా నీరు నిలిచి ఉంటే ఉపాధి హామీ పథకంలో పిల్లకాలువలు ఏర్పాటు చేసుకునేలా ఉపాధి కూలీలను ఉపయోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశించారన్నారు. నీరు నిల్వ వల్ల ధాన్యం మొలకలు రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులున్నారు.

గురువును గౌరవిస్తే ఉన్నత శిఖరాలు



పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో రచయితలను సత్కరిస్తున్న దృశ్యం

పెనుగొండ: గురువులు గౌరవించిన వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. శనివారం పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు సదస్సులో విద్య నైపుణ్యంలో మాతృభాష ప్రాధాన్యత అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ రామ్మోహనరావు రచించిన పురాణ గాథలహరి పుస్తకాన్ని శిష్యుడైన పాలక వర్గసెక్రటరీ కరస్పాండెంట్‌కు అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఎస్వీకేపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు మాట్లాడుతూ మాతృభాష కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఆర్ సూర్యనారాయణ, డాక్టర్ బాలచందర్ సాదే, ఎంఆర్‌వీ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్‌రావు, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ సాయి శ్రీనివాస్, డాక్టర్ కె.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి సందడి

ఉత్తర ద్వార దర్శనంతో పులకించిన భక్తులు



నరసాపురం: ప్రత్యేకాలంకరణలో ఆదికేశ ఎంబేరుమానార్ స్వామి



పెనుగొండ: కొతాలపర్రులో కేశవ స్వామి



నరసాపురం రూరల్: వేములదీవిలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు



పాలకొల్లు సెంట్రల్: రామాలయంలో స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి బయటకు తీసుకువెళుతున్న భక్తులు



పెనుగొండ: కొడమంచిలిలో రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నరసాపురం పట్టణంలోని వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులకు వీలుగా ఆలయ అధికారులు ఉత్తర ద్వార దర్శనాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశ ఎంబేరుమానార్ దేవస్థానం (కోవెల) తెల్లవారు జాము నుంచి భక్తులతో కిక్కిరిసింది. శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత ఆదికేశ ఎంబేర్ మానార్ స్వామిని ఉత్తర ద్వారం మీదుగా దర్శించుకున్నారు. స్వామివారి అలంకరణ ఆకట్టుకుంది. ఆలయ ధర్మకర్త పుప్పాల వెంకటకృష్ణ, ఈవో సీహెచ్ సురేష్‌లు, ఆలయ అర్చకుడు సుదర్శనం శేషాచార్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రకాశం రోడ్డులోని రామాలయం, పాతబజార్‌లోని వరాల వెంకటేశ్వరస్వామి ఆలయాలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. స్టీమర్ రోడ్డులోని వేణుగోపాలస్వామి, శివాలయం సెంటర్ సమీపంలోని మదనగోపాల స్వామి ఆలయాలు వద్ద ప్రత్యేకపూజలు చేసి, భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: వైకుంఠ ఏకాదశి కావడంతో శనివారం భక్తులతో వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. మొగల్తూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయం, రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాల స్వామి ఆలయం, కొత్తోటలోని బాల వేంకటేశ్వర స్వామి ఆలయం, పేరుపాలెం బీచ్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములదీవి పడమర పంచాయతీ కాపుల కొడపలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కల్పించడంతో ఉదయం 4 గంటల నుంచి భక్తుల రద్దీ ఏర్పడింది. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. మండలంలోని మల్లవరం వేంకటేశ్వరస్వామి ఆలయం, పసలదీవి రామాలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాడు చేశారు. పసలదీవి రామాలయంలో వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: రెండవ శ్రీరంగంగా ప్రసిద్ధి చెందిన కొతాలపర్రులోని స్వయంభూ కేశవస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం తెల్లవారు జాము నుంచి పెనుగొండ, ఆచంట మండలాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొతాలపర్రులోని కేశవస్వామి ఆలయాన్ని సందర్శించడానికి పెనుగొండ నుంచి ముక్కోటి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత బస్సు, ఆటోలు ఏర్పాటు చేయడంతో భక్తులు కిటకిటలాడారు. ఆలయ స్థానాచార్యుల ఆధ్వర్యంలో నిజరూప దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం పంచామృతాభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. గరుడ వాహనంపై కేశవస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మిరెడ్డి త్రిమూర్తులు, ట్రస్టీలు, దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. పెనుగొండ క్షేత్ర పాలకుడు జనార్ధన స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్టేట్ బ్యాంకు వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు దర్శనం చేసుకుని , అన్నప్రసాదం స్వీకరించారు. పెనుగొండ జవ్వాది వారి వీధి నూతన రామాయలంలోనూ, బజారురోడ్డు రామాలయం, చెరుకువాడ కేశవ స్వామి ఆలయం వద్ద, ఇలపర్రు వేణుగోపాల స్వామి ఆలయంలోనూ, వడలి ఆంజనేయ స్వామి, సిద్ధాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ భక్తుల రద్దీ నెలకొంది. కొడమంచిలి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశితో భక్తులుబారులు తీరారు. రథోత్సవం కనుల పండుగగా నిర్వహించారు.

ఆకట్టుకున్న రథోత్సవం

ముక్కోటి ఏకాదశి సందర్భంగా కొడమంచిలిలో రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి ఉత్తర ద్వార దర్శనం అనంతరం కోలాట భజనలు, వేషధారణల నడుమ గ్రామస్తులు రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పెనుగొండ మండలం ఇలపర్రు రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయం, సిద్ధాంతంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: ముక్కోటి ఏకాదశి పర్వదినం శనివారం కావడంతో వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం స్థానిక బుధవారపు వీధి రామాలయంలో ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు వేకువ జాము నుంచి క్యూ కట్టారు. ఉదయం 4.45 గంటల సమయంలో ఉత్సవ మూర్తులను పల్లకిలో ఏర్పాటు చేసి ఉత్తర ద్వారం ద్వారా బయటకు తీసుకువచ్చారు. పల్లకి మోయడానికి భక్తులు పోటీపడ్డారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను సభా మండపాల్లోకి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో జనార్ధన స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారం ద్వారా కొట్టాయం మండపంలోకి తీసుకువచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కెనాల్ రోడ్డులో ఉన్న దాసోహాంజనేయస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. చినబజారులో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి, యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ యువజన విభాగ మండల అధ్యక్షుల నియామకం

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలోని మండలాలకు వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగాలకు నూతన అధ్యక్షులను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేకు నియమిస్తూ శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన జారీ చేసింది. పోడూరు మండలానికి గెద్దాడ నాగ వెంకట సత్య ఏకలవ్య, పెనుగొండకు సుంకర నాగ వెంకట సత్యానారాయణ, పెనుమంట్రకు కొవ్వూరి నాగరాజు మోహన్‌రెడ్డి, ఆచంట మండలానికి పిల్లి రుద్ర ప్రసాద్‌లను నియమించారు. వీరి నియామకంపై వైఎస్సార్ సీపీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్యకరమైన సమాజమే దేశానికి బలం



లంకలకోడేరు సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎంఈఓ ఆర్ఎస్‌వీఎస్ గంగాధరశర్మ

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యకరమైన సమాజమే దేశానికి బలమని నోడల్ అధికారి, ఎంఈవో ఆర్ఎస్‌వీఎస్ గంగాధర శర్మ అన్నారు. మండలంలోని లంకలకోడేరు గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వాటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు ఉన్న నిరుపేదలకు పీఎం ఉజ్వల యోజన పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కనెక్షన్ పొందిన వారికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందిస్తారన్నారు. మెడికల్ ఆఫీసర్ డా.ఎం నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా ప్రజలకు అనేక ఆరోగ్య పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ చొప్పల రజని అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్.శ్రీనివాసరావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ జయబాబు, పంచాయతీ కార్యదర్శులు దూనబోయిన శ్రీనివాస్, కట్టుంగ కాశీ విశ్వనాథం, ఆరేపల్లి సింహాద్రి, చొప్పల కుటుంబరావు, ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్ర’ ర్యాలీలు



పాలకొల్లు అర్బన్: మునిసిపల్ కార్యాలయం వద్ద ఆడుదాం ఆంధ్ర ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం



పెనుగొండ: వల్లూరులో ఆడుదాం ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



నరసాపురం: 2కే రన్ నిర్వహిస్తున్న మున్సిపల్, పట్టణ వార్డు సచివాలయాల ఉద్యోగులు

పాలకొల్లు అర్బన్: ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్ చెప్పారు. పాలకొల్లు మునిసిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్ వరకూ నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర ర్యాలీని శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఈ పోటీలు నిర్వహించి నగదు పారితోషకాలతో పాటు క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందించే గొప్ప కార్యక్రమమన్నారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, నాయకులు చెన్ను విజయ్, జోగాడ ఉమామహేశ్వరరావు, తలుపుల భుజంగరావు, అమలాపురం జ్యోతిబాలాజీ పాల్గొన్నారు.

పూలపల్లిలో

పూలపల్లి జిల్లా పరిషత్ ఉన్న తపాఠశాల విద్యార్థులతో క్రీడా ర్యాలీ నిర్వహించారు. ఈవోపీఆర్డీ కె మాణిక్య వైభవతి, పంచాయతీ కార్యదర్శి లింగం సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్తపేటలో

కొత్తపేట గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర ర్యాలీని సర్పంచ్ కవురు భారతి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి ఓదూరి సూర్యప్రకాశరావు (రాజా), సచివాలయ కార్యదర్శి జానకిరామచంద్ర, వలంటీర్లు పాల్గొన్నారు.

వల్లూరులో..

పెనుగొండ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రలో భాగంగా వల్లూరులో శనివారం సచివాలయం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నేలపూడి బేబీ, కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీ రఘుబాబు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’పై అవగాహన

నరసాపురం: యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై అవగాహన కోసం శనివారం మున్సిపాలిటీ, సచివాలయాల సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా యువతను క్రీడల వైపు తీసుకెళ్లేలా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా, క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ మీదుగా 2కే రన్ సాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు సిర్రా కాంతమ్మ, మల్లాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం



కోర్టు ప్రాంగణంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపించాలని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ సూచించారు. శనివారం నరసాపురం కోర్టులో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన జడ్జి విజయదుర్గ మాట్లాడుతూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవచ్చని చెప్పారు. శిబిరంలో న్యాయమూర్తులు, కోర్టు ఉద్యోగులు, సిబ్బంది, న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలకు బీపీ, షుగర్‌తో పాటు పలు రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్జిలు వై.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్‌జీ కుమార్, ఉచిత న్యాయవాదులు సీహెచ్ వెంకటేశ్వరరావు, కేసీహెచ్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంగరాజు

భీమవరం: రాష్ట్రంలో సామాజికన్యాయం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధ్యమైందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సెల్ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. శనివారం భీమవరంలో విలేకర్లతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీలకు ప్రభుత్వంలో అత్యధిక పదవులిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తలెత్తుకుని తిరుగుతున్నారంటే ముఖ్యమంత్రి అందించిన పథకాలే కారణమని మంగరాజు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు కట్టించి ఇస్తున్నట్లు చెప్పారు. క్రైస్తవ మిషనరీ ఆస్తులను కొల్లగొట్టిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎస్సీలు, క్రైస్తవులపై ప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు. జగన్ దళితుల పక్షపాతి అని చంద్రబాబు ఎన్ని మాటలు చెప్పినారానున్న ఎన్నికల్లో దళితులంతా జగన్‌కు మద్దతుగా ఉంటారని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి కిరణ్, వైఎస్సార్ సీపీ నాయకులు చీర సునీల్‌బాబు, బిరదా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ M.Com, M.A English, Spot / M.Q Admissions Last Date: 29/12/2023. Ladies no Tution Fee, Gents 5,000/- PLNM Degree College, Opp: ANU, Gnt. 9177408565 [G-781740]

Real Estate

■ ఏలూరు - అశోక్‌నగర్‌లో సామాన్యునికి అందుబాటులో అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ఇళ్లు, స్థలాలు, బిల్డింగ్స్ అపార్ట్‌మెంట్‌లు తోటలు, పొలాలు, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర॥ మణిశ్రీ రియల్‌ఎస్టేట్స్ (R), ఏలూరు. సంప్ర॥ 93907 67614. [P-277]

■ తణుకు - సజ్జాపురం 14వ వార్డు హరిశ్చంద్ర టవర్స్ వెనుక బృందావన ఎన్‌క్లేవ్ G-104 2BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 8978778709, 9866089164 [P-779460]

■ తాడేపల్లిగూడెం నందు 19 ఎ॥ & భీమవరం నందు 2,300 చ॥గ॥, 2700 చ॥గ॥, 7,260 చ॥గ॥ Plots & ఏలూరులో 240 చ॥గ॥ ఇల్లు అతితక్కువ ధరకు అమ్మబడును. సంప్ర॥ 73969 98125 [V-6350]

■ జంగారెడ్డిగూడెం రాజుల కాలనీలో 460 చ॥గ॥ గల స్థలం బ్యాంక్‌లో తనకా ఉన్నది అమ్మకమునకు కలదు సంప్రదించండి: 93463 66952 [P-772934]

■ విజయవాడ YSR జంక్షన్ 1 టౌన్‌కి దగ్గరలో MSR డెవలపర్స్ వారి వెంచర్‌లో కరెంటు, తారు రోడ్డు సౌకర్యంతో వెస్ట్ బైపాస్ ఆనుకొని 100 గజాల నుండి గజం 10,999/- ✆ 96767 80839, 96425 51617 [B-1263185]

HOUSE FOR SALE

■ ఏలూరు, శనివారపుపేట, దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మించుచున్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ అమ్మకంనకు కలవు. సంప్ర॥99488 47689, 95535 11126. [P-276]

LAND FOR SALE

■ ఏలూరు పడమర వీధి వైభవ్ టవర్స్ వెనుక 192 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9848961212, 9948360197 [P-232]

FLAT FOR SALE

■ ఏలూరు రైల్వేస్టేషన్ దగ్గరలో 2 బెడ్‌రూమ్ లగ్జరి ఫ్లాట్లు (1200 చ॥ అడుగులు). రూ. 28 లక్షలకే లభించును. హర్ష బిల్డర్స్. ఫోన్ : 98481 26426 [V-2321]

■ భీమవరం-2, వంశీకృష్ణ నగర్, నారాయణ స్కూల్ వద్ద, సత్యం రెసిడెన్సీ నందు, 2BHK అపార్ట్మెంట్ తూర్పు ముఖం, కారు పార్కింగ్‌తో అమ్మకంనకు కలదు. సం.ప్ర: 94901 10868 [C-777285]

■ భీమవరం గుడిపూడి, నరసయ్య అగ్రహారం, పార్కు వీధి, పార్కు దగ్గర 891 చ॥గ॥ల ప్లాట్ నెం. 7 & 8 ఖాళీ స్థలం రూ.1,62,50,000/-నకు కనీసపు ధరగా నిర్ణయించి వేలం ద్వారా అమ్మబడును. ఫోన్ : 98496 36969 [V-2218]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6299]

BUSINESS OFFER

■ సాయినాథ్ ప్రీకాస్ట్ కాంపౌండ్ వాల్స్ ఏలూరు, మా వద్ద పొలాలకు, వెంచర్లకు ప్రహరి గోడలు రకరకాల డిజైన్లతో అతి తక్కువ సమయం తక్కువ ధరకే కట్టించబడును. సంప్ర: 94901 71873 [P-772936]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

వధువు కావలెను

■ కుల పట్టింపు లేదు, MBA, 40, 5.8, ఎరుపు సొంత బిజినెస్ 10 Cr ప్రాపర్టీ ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ, 45 సం॥లోపు వధువు కావలెను. (నో బ్రోకర్స్) ✆ 8143897696 [B-1255468]

Wanted

■ భీమవరం పుష్పా పెట్రోల్ బంక్ నందు పని చేయుటకు పంపు బాయ్స్ కావలెను. మంచి జీతం కలదు. సంప్ర: 9010580330, 9059122351 [P-779311]

■ హాల్‌మార్క్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నందు ఏలూరులో Work చేయుటకు టెలికాలర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ కావలెను. జీతం అనుభవము బట్టి. సంప్ర॥ 92474 13848. [P-772946]

■ వాంటెడ్ స్టాఫ్ శ్రీ కృష్ణ మెడికల్ లైన్స్ ఏలూరు నందు పనిచేయడానికి స్టాఫ్ కావలెను. 10th పాస్/ఫెయిల్ కొత్త వారికి కూడా అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి : 9246662466 [P-772942]

■ వాంటెడ్ డ్రైవర్ శ్రీ కృష్ణ మెడికల్ లైన్స్ ఏలూరు నందు పనిచేయడానికి, వ్యాన్ డ్రైవర్ కావలెను. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9246662466 [P-772937]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788229]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167568]

■ Wanted SM / Senior SM for Leading Life Insurance Co. in Eluru Branch. Agency Channel. Experienced / Freshers minimum Graduation. ✆ 73865 42438 [B-561]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు 35 నుండి 55 సం॥లు వయస్సు గల స్త్రీ కావలెను. ✆ : 86395 44676, 88865 50044 [R-208]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V-797029]

■ Wanted Floor Manager, Cashier Salas Executives, Tele Callers, Marketing Staff to Branded Jewellery Showroom, Eluru. Freshers also can apply. Intrested persons can send resumes to btqelr@gmail.com cont: 7386122448 [G-547]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్ కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అధ్యాపకులు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించ చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

